మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ దుర్మార్గం

● వైఎస్సార్ సీపీ కనిగిరి ఇన్‌చార్జి దద్దాల నారాయణ


కనిగిరిలో మాట్లాడుతున్న దద్దాల నారాయణ, పక్కన నేతలు

కనిగిరిరూరల్:

పేదల విద్య, వైద్యం కోసం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా 17 మెడికల్ కాలేజీలకు శ్రీకారం చుట్టారని, కానీ కూటమి ప్రభుత్వం కోట్లు దండుకునేందుకు వాటిని ప్రైవేటీకరణ చేస్తోందని వైఎస్సార్ సీపీ కనిగిరి ఇన్‌చార్జి దద్దాల నారాయణ ధ్వజమెత్తారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు నిరసనగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని శనివారం కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డులో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రచ్చబండ కార్యక్రమంలో దద్దాల మాట్లాడుతూ విద్య, వైద్యం ప్రైవేటీకరణ వల్ల పేద విద్యార్థులకు అందనంత దూరమవుతనాయన్నారు. ప్రజలకు నాణ్యమైన ఉచిత వైద్యం అందుబాటులో లేకుండా పోతుందన్నారు. పేదలు, మధ్య తరగతి ప్రజలకు ఉచిత సూపర్ స్పెషాలిటీ సేవలు దూరమవుతాయన్నారు. కూటమి ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా ప్రజలంతా సంఘటితం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం సంతకాల సేకరణ చేపట్టారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, వైస్ చైర్మన్ పులిశాంతి, కౌన్సిలర్లు, నాయకులు పసుపులేటి దీప, పులి శాంతి, సిరుప గోవర్ధన్ రెడ్డి, రాచపూడి మాణిక్యరావు, సూరసాని మోహన్ రెడ్డి, కటికల వెంకటరత్నం, గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి, డాక్టర్ షేక్ నాయబ్ రసూల్, డాక్టర్ ఆవుల కృష్ణారెడ్డి, చింతం శ్రీనివాసులు, ద్రోణాదుల చెంచులు, అయిమల్ల నాగమణి, చింతగుంట్ల కిషోర్బాబు, పిల్లి లక్ష్మీనారాయణరెడ్డి, షేక్ పోలిచర్ల రహీంబాష, దాసరి మురళి, యర్రబల్లి దేవరాజు, ఇండ్ల శ్రీకాంత్, ఇండ్ల భాను, నెలకుర్తి మహేశ్వరి, షేక్ షకీలా, చింతలపూడి చెంచులు, దర్శి ఫణి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

పామూరు: కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలలను కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టేందుకే పీపీపీ పద్ధతిలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేట్‌పరం చేస్తోందని వైఎస్సార్ సీపీ కనిగిరి ఇన్‌చార్జ్ డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ అన్నారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ శనివారం మండలంలోని వగ్గంపల్లె, చెంచిరెడ్డిపల్లె గ్రామాల్లో పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి ఆధ్వర్యంలో కోటిసంతకాల సేకరణ, రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దద్దాల మాట్లాడుతూ నాడు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిరుపేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం ఉచితంగా అందించాలని, పేద విద్యార్థులకు కలగా మారిన వైద్యవిద్యను చేరువచేయాలన్న ఉన్నత లక్ష్యంతో 17 వైద్యకళాశాలలను మంజూరు చేయించి నిర్మాణానికి శ్రీకారం చుట్టి 5 పూర్తి చేయగా మరికొన్ని వివిధ దశల్లో ఉన్నాయన్నారు. ఎన్నికల తరువాత రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టడంతో వాటిని పీపీపీ పద్ధతిలో ప్రైవేట్‌పరం చేసేందుకు సిద్ధమయిందని ఇది అత్యంత హేయమైన చర్యఅన్నారు. ప్రభుత్వం మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ నిర్ణయం వెనక్కు తీసుకోవాలని డిమాండ్‌చేస్తూ, ప్రభుత్వ తీరును నిరసిస్తూ ప్రజల అభిప్రాయాలతో కోటిసంతకాల సేకరణ చేస్తున్నట్లు దీనిని గవర్నర్‌కు నివేదించనున్నట్లు తెలిపారు. ఎంపీపీ, పార్టీ ప్రకాశంజిల్లా జోనల్ ప్రెసిడెంట్ గంగసాని లక్ష్మి, వైస్ ఎంపీపీ గంధం ఏసురత్నం, ఉపాధ్యాయ విభాగం జిల్లా అధ్యక్షుడు కల్లూరి రామిరెడ్డి, షేక్.చాంద్‌బాషా, ఎంపీటీసీ రెక్కల అనిత, ఎస్సీసెల్ రాష్ట్రనాయకులు కటికల వెంకటరత్నం, గట్లా విజయబాస్కర్‌రెడ్డి, జొన్నలగడ్డ గోవిందయ్య, ఎలికా అచ్చయ్య, జి.వెంకటరెడ్డి, మైనారిటీసెల్ షేక్.గయాజ్, ఎస్టీసెల్ శ్రీరాం శ్రీనివాసులు, దగ్గుల వెంకటేశ్వర్‌రెడ్డి, షేక్.షరీఫ్, పిల్లి బాలనాగిరెడ్డి, యం.మహేష్, తేలుకుట్ల శ్రీనివాసులు, కోడూరి రామసుబ్బారెడ్డి, పావులూరి ఆదినారాయణ, గుంటుపల్లి సుబ్బారామయ్య, దగ్గుల శ్రీనివాసరెడ్డి, పుట్లూరి రవీంద్రారెడ్డి, పాలేటి ప్రేమ్, డబ్బుగొట్టు వెంకటేష్, ఖాజాహుస్సేన్, ఆర్.మహేంద్ర, జి.శ్రీనివాసయాదవ్, నాగూర్‌బాషా, కాకర్ల చక్రీరావు, బాలిబోయిన పిచ్చయ్యయాదవ్, యం.కృష్ణయ్య, బి.మాలకొండరాయుడు, అంబటి నాగిరెడ్డి, కుమ్మిత రమణయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, సీనియర్ నాయకుడు గాయం బలరామిరెడ్డి అన్నారు. మండలంలోని వేములపాడు, గాయంవారిపల్లి, మహ్మదాపురం, లింగుంగుండ్ల గ్రామాల్లో కోటి సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రచ్చబండలో ఆయన మాట్లాడుతూ మెడికల్ కాలేజీలను సొంత మనుషులకు అప్పగించేందుకు చంద్రబాబు పీపీపీ విధానాన్ని తెరపైకి తీసుకువచ్చారన్నారు. పేదలకు, వైద్యం విద్య దూరం చేయాలన్న దుర్మార్గపు ఆలోచనను చంద్రబాబు విరమించుకోవాలన్నారు. అనంతరం గ్రామంలో జరిగిన రచ్చబండలో కోటి సంతకాలు సేకరణ చేపట్టారు. కార్యక్రమంలో జిల్లా రైతు ప్రధాన కార్యదర్శి శ్యామల సాంబిరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు సానికొమ్ము మధుసూదన్‌రెడ్డి, ఎంపీపీలు కొదమల బెంజి, రుద్రపాటి శోభ సాల్మన్ రాజు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు వేశపోగు గురుప్రసాదు, యూత్ అధ్యక్షుడు భవనం క్రిష్టారెడ్డి, మండల బూతు కమిటీల అధ్యక్షుడు కస్తాల బాలాజీ, మాజీ ఎంపీపీ గాయం ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

వెలిగండ్ల(కనిగిరిరూరల్): పేద వర్గాలకు వైద్య విద్యను దూరం చేసేందుకే సీఎం చంద్రబాబు ప్రైవేటీకరణ కుట్రకు తెరలేపారని పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు, జెడ్పీటీసీల సంఘం అధ్యక్షుడు గుంటక తిరుపతిరెడ్డి అన్నారు. మండలంలోని గుడిపాటిపల్లి పంచాయతీలో పార్టీ మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి అధ్యక్షతన కోటి సంతకాల సేకరణ, రచ్చబండ నిర్వహించారు. కూటమి ప్రభుత్వ దుష్ట బుద్ధిని ప్రజలకు వివరించేందుకు వైఎస్సార్‌సీపీ కోటి సంతకాల సేకరణ చేపట్టినట్లు చెప్పారు. పార్టీ శ్రేణులంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు. నాయకులు కాకర్ల వెంకటేశ్వర్లు, కటికల అశోక్ కుమార్, ఓసూరి మునసలయ్య, కొమ్ము మాలకొండారెడ్డి, నల్లబోతు చెన్నకృష్ణయ్య, సర్పంచ్‌లు తాతపుడి సురేష్, ఎలికా నారాయణ, గంజి రవీంద్రారెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.


వగ్గంపల్లెలో కోటిసంతకాల సేకరణ ప్రారంభిస్తున్న ఇన్‌చార్జ్ డాక్టర్ దద్దాల, నాయకులు


లింగుంట్లలో సంతకాలు సేకరిస్తున్న నేతలు


గుడిపాటిపల్లిలో కోటి సంతకాల సేకరణలో నేతలు

క్లుప్తంగా

బొర్రారెడ్డిని పరామర్శించిన దద్దాల


బొర్రారెడ్డిని పరామర్శిస్తున్న దద్దాల

కనిగిరి రూరల్: ఇటీవల ఆపరేషన్ చేయించుకొని కనిగిరిలో విశ్రాంతి తీసుకుంటున్న వైఎస్సార్ సీపీ పీసపల్లి కన్వీనర్ గోపవరపు బొర్రారెడ్డిని పార్టీ కనిగిరి ఇన్‌చార్జి దద్దాల నారాయణ శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఓకేరెడ్డి, సూరసాని మోహన్‌రెడ్డి, పులి శ్రీనివాసరెడ్డి, పల్నాటి భాస్కర్‌రెడ్డి, మూలే రాజశేఖర్‌రెడ్డి, భూమిరెడ్డి కొండారెడ్డి, మూలే బ్రహ్మరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాణసంచా విక్రయాలకు అనుమతి తప్పనిసరి

కొండపి: బాణసంచా విక్రయాలకు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్సై బి.ప్రేమ్ కుమార్ అన్నారు. లైసెన్సు లేకుండా ఎవరైనా దీపావళి మందుగుండు విక్రయిస్తే వారిని అదుపులోకి తీసుకొని కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

పీసీపల్లి: అనుమతి లేకుండా దీపావళి బాణసంచా విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామని ఎస్సై కోటయ్య హెచ్చరించారు. అన్ని రకాల అనుమతులు తీసుకొని ఖాళీ ప్రదేశాల్లో పెట్టాలన్నారు.

టంగుటూరు: అనుమతి లేకుండా మండల పరిధిలో దీపావళి టపాసులు అమ్మితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై నాగమల్లేశ్వరరావు తెలిపారు. లైసెన్సు లేకుండా విక్రయిస్తే వారిపై చర్యలు తప్పవన్నారు.

ఉత్సాహంగా దీపావళి ముందస్తు వేడుకలు


దీపావళి ముందస్తు వేడుకలు నిర్వహిస్తున్న విద్యార్థులు

పామూరు: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో శనివారం దీపావళి ముందస్తు వేడుకలు విద్యార్థులు బాణసంచా కాల్చి, దీపాలు వెలిగించి ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు శ్రీకృష్ణుడు తన భార్య సత్యభామచేత నరకాసురుని వధింపచేసే పురాణ గాథను విద్యార్థులకు వివరించారు. ఆడవారు అంటే అబలలు కాదు సబలలని, ఆదిశక్తి స్వరూపులని పేర్కొన్నారు.

పరిశుభ్రమైన వాతావరణంతో ప్రశాంతత

కనిగిరిరూరల్: పరిశుభ్రమైన వాతావరణం వల్ల దేవాలయాలల్లో దైవత్వం లభిస్తుందని మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. కార్తీక మాసం పర్వదినం పురస్కరించుకొని శనివారం స్థానిక మార్కండేశ్వర దేవాలయం పరిసరాల ప్రాంతాలను ఆలయ నిర్వాహకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్మికులతో కలిసి శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ ఆరోగ్యకరమైన వాతావరణం వల్ల భక్తులు ఆరోగ్యంగా ఉండటమే కాకుండా మానసిక ప్రశాంతత పొందగలుగుతారన్నారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వాగిచెర్ల వెంకటేశ్వర్లు మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ నాయబ్ రసూల్, శానిటరీ సెక్రటరీ ప్రసాదు, విజేత కళాశాల అధినేత అరుణోదర్ తదితరులు పాల్గొన్నారు.

వాయు కాలుష్యంపై అవగాహన అవసరం


పొన్నలూరులో మొక్క నాటుతున్న అధికారులు

పొన్నలూరు: వాయు కాలుష్యంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి నివారణకై చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ సుజాత అన్నారు. పొన్నలూరులో శనివారం క్లీన్ ఎయిర్ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేకంగా ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాయు కాలుష్యం నివారణలో భాగంగా ప్రతి ఒక్కరూ చెట్లును నాటి పెంచాలన్నారు. అలాగే ప్రజా రవాణాను, పరిశుభ్రమైన పారిశ్రామిక పద్ధతులను ప్రోత్సహిస్తే వలన వాయు కాలుష్యాన్ని నివారించవచ్చన్నారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. ఏఎంసీ చైర్మన్ కర్నా తిరుపతమ్మ, తహసీల్దార్ పుల్లారావు, ఇన్‌చార్జి ఈఓఆర్డీ సుబ్రహ్మణ్యం, ఎంఈఓ రవిచంద్రబాబు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

మంచినీళ్లవ్వండి మహాప్రభో

● 20 రోజులుగా నీళ్లు రాక ఇక్కట్లు
● పట్టించుకోని అధికారులు

కొండపి: పంచాయతీలోని దాసిరెడ్డిపాలెం ఎస్సీ కాలనీలోకి 20 రోజుల నుంచి నీరు అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో రోజు మార్చి రోజు పంచాయతీ నీళ్లు ఇచ్చేవారు. ప్రస్తుతం గత 20 రోజుల నుంచి నీళ్లు రావడం లేదు. కొండపి పంచాయతీకి చెరువులో ఉన్న రక్షిత మంచినీటి కేంద్రం నుంచి నీరు అందిస్తుంటారు. అక్కడ నుంచి నీళ్లు దాసిరెడ్డిపాలెంలో ఉన్న ట్యాంకుకు సరఫరా చేసి ఆ ట్యాంకు ద్వారా దాసిరెడ్డిపాలెం గ్రామానికి సరఫరా చేస్తుంటారు. అయితే అక్కడ ఉన్న ట్యాంకు నుంచి నీళ్లు సరఫరా కావడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. బోర్లు ఉన్న ప్రజలు ఏదో ఒక విధంగా సర్దుకుంటున్నా బోర్లు లేని పేదలు తాగేందుకు, ఇతర అవసరాలకు సుదూర ప్రాంతం వెళ్లి నీళ్లు తెచ్చుకుంటున్నారు. అత్యవసర సమయంలో నీళ్లు లేక తమ పనులను వాయిదా వేసుకుంటున్నారని వాపోతున్నారు. అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిరా కనీసం స్పందించడం లేదని వాపోయారు. ఎందుకు ఇంత వివక్ష చూపిస్తున్నారో అర్థం కావడం లేదని, ఇప్పటికైనా అధికారులు స్పందించి దాసిరెడ్డిపాలెం ఎస్సీ కాలనీకి పంచాయతీ నీళ్లు వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.


దాసిరెడ్డిపాలెంలోని వాటర్ ట్యాంక్

మధ్యాహ్న భోజనం సక్రమంగా అమలు చేయాలి


తూర్పునాయిడిపాలెంలో సమావేశంలో మాట్లాడుతున్న హెచ్‌ఎం సుధారాణి

టంగుటూరు: మధ్యాహ్న భోజనం పథకం సక్రమంగా అమలు చేయాలని క్లస్టర్ ప్రధానోపాధ్యాయురాలు సుధారాణి అన్నారు. మండలంలోని తూర్పునాయుడుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమావేశం క్లస్టర్ ప్రధానోపాధ్యాయురాలు సుధారాణి అధ్యక్షతన శనివారం నిర్వహించారు. సమావేశానికి క్లస్టర్ పరిధిలోని 10 ప్రాథమిక ఉన్నత, 3 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం సుధారాణి మాట్లాడుతూ ఉపాధ్యాయుల హాజరు ఉదయం 9 గంటలకు నమోదు చేసుకోవాలని, విద్యార్థుల ఆపార్ ఐడీలు త్వరగా పూర్తిచేయాలన్నారు. జీసీడీఓ కె.హేమలత, హెచ్‌ఎం సుధాకర్ శ్రీనివాసరావు, సిబ్బంది సురేష్ పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ కార్యకర్తకు నివాళి

ఉలవపాడు: మండల పరిధిలోని భీమవరం గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ కార్యకర్త పొంతగాని ప్రసాద్ అనారోగ్యంతో మృతి చెందాడు. మృతి చెందిన కార్యకర్తకు శనివారం మండల వైఎస్సార్ సీపీ నాయకులు నివాళులర్పించారు. ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. మండల పార్టీ అధ్యక్షుడు నన్నం పోతురాజు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ధనకోటేశ్వరరావు, నియోజకవర్గ ఐటీవింగ్ అధ్యక్షుడు పాలవల్లి అమర్‌నాథ్‌రెడ్డి, మండల ముస్లిం, మైనారిటీ అధ్యక్షులు దస్తగిరి, ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు సుదర్శి శ్రీహరి తదితరులు నివాళులర్పించారు.

373 పొగాకు బేళ్లు తిరస్కరణ


టంగుటూరులో వేలం నిర్వహిస్తున్న అధికారులు

కొండపి: స్థానిక వేలం కేంద్రంలో బేళ్లు తిరస్కరణ కొనసాగుతూనే ఉంది. 14వ రౌండు ప్రారంభం నుంచి ఈ తిరస్కరణ పరంపర కొనసాగుతూనే ఉంది. దాదాపు రోజుకు సగటుగా 250 పైగా బేళ్లు తిరస్కరణ జరగడంతో రైతులు తీవ్ర ఆవేదనలో ఉన్నారు. శనివారం నిర్వహించిన వేలంలో క్లస్టర్ పరిధిలోని నేతివారిపాలెం, రామచంద్రాపురం గ్రామాలకు చెందిన రైతులు 1285 బేళ్లను వేలానికి తీసుకురాగా 912 బేళ్లను కొనుగోలు చేసి 373 బేళ్లను తిరస్కరించారు. గరిష్ట ధర రూ.316, కనిష్ట ధర రూ.70, సరాసరి ధర రూ.207.15గా నమోదైంది. వేలంలో 13 కంపెనీలు పాల్గొన్నాయి.

టంగుటూరు: స్థానిక వేలం కేంద్రానికి టంగుటూరు, జరుగుమల్లి, సాదువారిపాలెం, వావిలేటిపాడు గ్రామాలకు చెందిన రైతులు 1053 బేళ్లను తీసుకువచ్చారు. వ్యాపారులు 820 బేళ్లను కొనుగోలు చేసి 233 బేళ్లను తిరస్కరించారు. గరిష్ట ధర రూ.316, కనిష్ట ధర రూ.70, సరాసరి రూ. 209.53గా నమోదైంది. వేలంలో 42 మంది వ్యాపారులు పాల్గొన్నారు.


కొండపిలో వేలం నిర్వహిస్తున్న అధికారులు

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత


జరుగుమల్లిలో మొక్కలు నాటుతున్న తహసీల్దార్ మురళి


పరిసరాలను శుభ్రం చేస్తున్న తహసీల్దార్


పామూరులో మొక్కలు నాటుతున్న తహసీల్దార్, డీటీ

కొండపి: పరిసరాల శుభ్రత అందరి బాధ్యత అని తహసీల్దార్ శీలం శ్రీనివాసరావు అన్నారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో శనివారం క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. తహసీల్దార్ శ్రీనివాసరావు స్వయంగా చీపురుతో ఊడ్చి పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రంగా ఉంటే అందరూ ఆరోగ్యంగా ఉంటారన్నారు. మన చుట్టూ ఉండే పరిసరాలను ఎప్పటికప్పుడు గమనించుకుంటూ చెత్తా చెదారాలను పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తహసీల్దార్ కార్యాలయాన్ని మొత్తం పరిశుభ్రపరిచారు. డిప్యూటీ తహసీల్దార్ రవి, ఆర్ఐ శ్రీనివాసరావు, వీఆర్ఏలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జరుగుమల్లి(సింగరాయకొండ): పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని తహసీల్దార్ పి.మురళి అన్నారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో జరిగిన స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటి ప్రతిజ్ఞ చేశారు. మండలంలోని కె.బిట్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కస్తూర్బా పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఎంపీడీఓ రమణమూర్తి మొక్కలు నాటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.

పామూరు: స్వర్ణాంధ్ర..స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా పంచాయతీ కార్యదర్శి జి.అరవిందారెడ్డి ఆధ్వర్యంలో పామూరులో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం రెవెన్యూ కార్యాలయంలో ఎన్‌జీఓ షేక్.నాయబ్‌రసూల్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. తహసీల్దార్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు, భావితరాల భవిష్యత్‌కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. ఎంపీటీసీ బొల్లా నరసింహారావు, సింగిల్‌విండో చైర్మన్ యు.హరిబాబు, ఇర్రి కోటిరెడ్డి, వీఆర్‌ఓలు సరస్వతి, బి.కుమార్, మెంటా నరసింహారావు, అమీర్‌బాబు, టీవికే.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని ఎంపీడీఓ ఎం రంగసుబ్బరాయుడు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ప్రతిజ్ఞ చేశారు. అనంతరంమొక్కలు నాటారు. ఏఓ హనుమంతరావు, ఈఓఆర్డీ హనుమంతరాజు, కార్యాలయ సిబ్బంది రమేష్, కార్యదర్శులు ,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అధ్వానంగా వసతి గృహాల నిర్వహణ


అసంపూర్తిగా ఉన్న పాఠశాల భవనాన్ని పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

పొన్నలూరు: కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వ వసతి గృహాల నిర్వహణ అధ్వానంగా తయారైందని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కేజీ మస్తాన్ అన్నారు. పొన్నలూరులో గత ఏడాదిన్నరగా అసంపూర్తిగా మిగిలిపోయిన గిరిజన ఆశ్రమ పాఠశాల భవనాన్ని శనివారం ఎస్‌ఎఫ్ఐ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన ఆశ్రమ పాఠశాల నూతన భవనం నిర్మాణం ఇప్పటి వరకు 70 శాతం వరకు పూర్తయిందన్నారు. కానీ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మిగిలిన పనులను పూర్తి చేసి వాడుకలోకి తేలేదన్నారు. దీంతో అద్దె భవనంలో చాలీచాలని గదులతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అలాగే అసంపూర్తి భవనం గొర్రెలకు, అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారిందన్నారు. సంబంధిత మంత్రి, ఉన్నతాధికారులు స్పందించి నూతన భవనాన్ని పూర్తి స్థాయిలో నిర్మించి వాడుకలోకి తెచ్చి పేద విద్యార్థుల కష్టాలను తీర్చాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు పాండు, శ్రీను పాల్గొన్నారు.

ప్రతిభా పరీక్షలతో విద్యార్థుల్లో విజ్ఞానం పెంపు

సీఎస్‌పురం(పామూరు): ప్రతిభా పరీక్షలతో విద్యార్థుల్లో పోటీతత్వం, ఆలోచనా శక్తి పెరిగి తద్వారా పరిజ్ఞానం పెంపొందుతుందని జెడ్పీహెచ్ఎస్ శీలంవారిపల్లె హెచ్‌ఎం బోడా ప్రసాద్ అన్నారు. జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో శనివారం 8, 9, 10 విద్యార్థులకు ఇంగ్లీష్, తెలుగుమీడియంలో ప్రతిభ పరీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా శీలంవారిపల్లెలో జరిగిన కార్యక్రమంలో హెచ్‌ఎం, ఉపాధ్యాయులు ప్రతిభాపరీక్షల ప్రశ్నాపత్రాన్ని ఆవిష్కరించారు. పోటీపరీక్షలో మొత్తం 40 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పోటీపరీక్షల్లో పాల్గొనాలని, తద్వారా పోటీపరీక్షలపై పూర్తి అవగాహన ఉంటుందన్నారు.


జేవీవీ ప్రశ్నాపత్రం ఆవిష్కరిస్తున్న హెచ్‌ఎం, ఉపాధ్యాయులు